రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం :
గానం :

# 48. వెలిగించు శాంతిదీపము

వెలిగించు శాంతి దీపం ప్రతి హృదయంలో

ప్రభవించు దైవరూపం ప్రగతి పథంలో

జనావళికి మోదము నీవై - మహా విజయ నాదము నీవై

శ్రుతి చేసిన జీవన రాగం చరితార్థం కాగా

కవి రాజుల కలలు పండిన - పురాణాల పుణ్య భూమిరా

లోకానికి కాంతి చూపిన - ప్రబోధాల సత్యగామిరా

యశోరాశి మన భారతి - నిజం తెలిసి సాగి

మతహంకృతి జ్వాలలెగసినా - మానవతే యిల సోలినా

స్వార్థానికి దాసోహమ్మని - మహోదయం నేల రాలినా

గతం చూసి జాలిని బూని - నడుం కట్టి సాగి